ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

కాంగ్రెస్‌కు మద్దతిస్తే కష్టాలు మొదలైతయ్..

బెల్లంపల్లి రూరల్, నవంబర్ 22 : తెలంగాణ రాక ముందు కాంగ్రెస్ పాలన చూశాం. కరెంటు ఎప్పుడ చ్చేదో.. తెల్సని పరిస్థితి ఉండే. కరెంటు లేక పంటపొ లాలు ఎండిపోయేవి. అప్పుల పాలయ్యేటోళ్లం. తెలం గాణ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ సారు రైతన్నల కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చిండు. 24 గంటల కరెంటిచ్చి దేవుడిలా ఆదుకుంటున్నడు. రైతుబంధు, రైతుబీమా, పంటరుణమాఫీ, నాణ్యమైన ఎరు వులు,విత్తనాలను అందిస్తూ భరోసా నింపుతున్నడు. పల్లెల్లో పాడుబడ్డ చెరువులను బాగు చేపించిండు. ఎవుసానికి నీరందించేలా మస్తు కష్టపడ్డడు. నాకు రెండున్నర ఎక రాల పొలం ఉంది. పంటకు సరిపడా కరెంటు, సాగునీరందడంతో ఈ తొమ్మిదేళ్లు ఎలాంటి ఇబ్బందులు పడలేదు. పండించిన పంట కూడా గ్రామాల్లోనే కల్లాల మీదనే కొనుగోలు చేస్తున్నడు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుల బతుకులు ఆగ మైతయి. కరెంటు కష్టాలు మొదలైతయి. ఈ తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో రైతులు హాయిగా ఉన్నరు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చెబుతున్నడు. 10 హెచ్‌పీ మోటర్లు కొనాలంటే రూ.లక్షకు పైగా ఖర్చు అయితది. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి చాన్స్ ఇస్తే ఉన్న కరెంటు పోతది. కేసీఆర్ సార్ ఉంటేనే రైతులకు న్యాయం జరుగుతది. రైతులను అన్ని విధాలా ఆదుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికే అండగా నిలబడతాం. మూడోసారి గెలిపించుకుంటాం.

- యాటకాల శ్రీనివాస్, రైతు, చాకేపల్లి

ఎవుసంపై అవగాహన లేకే..

జైపూర్, నవంబర్ 22 : రైతు లకు కేసీఆర్ ఇచ్చిన 24 గంటల విద్యు త్‌తో తిప్పలు లేకుంట పంటలు పండినయ్. కాంగ్రెస్ పాలనలో కరెంటు ఎప్పుడు వచ్చేదో.. ఎప్పుడు పోయేదో తెలిసేది కాదు. తెలంగాణ వచ్చిన పుట్టి నుంచి 24 గంటల కరెంటు ఇస్తున్నరు. కాంగ్రెస్ రేవం త్‌రెడ్డి మూడు గంటలే కరెంటు చాలంటుండు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలే అంటుండు. ఈ 10 హెచ్‌పీ మోటర్‌కు ఏడికి పోవాలే. రేవంత్‌రెడ్డికి రైతుల కష్టాలు తెలి యవు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే ట్రాన్స్‌ఫార్మర్లు ఆగుతయా. ఎవ్వసంపై అవగాహన లేదు. నోటికొ చ్చినట్లు మాట్లాడుతున్నరు. రైతుల బాగు కోరే బీఆర్ఎస్‌తోనే మేముంటం.

- వేముల రామగౌడ్, రైతు, నర్సింగపురం

వాళ్ల మాటలు పట్టించుకోవద్దు..

చెన్నూర్, నవంబర్ 22 : కాంగ్రె సోళ్లు చెప్పినట్లు 10 హెచ్‌పీ మోటర్ల పెట్టుకుంటే ఇప్పుడున్న ట్రాన్స్‌ఫార్మర్లు ఒక్కటి కూడా ఆగదు. ఎక్కడికక్కడ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతవి. ఇప్పుడు ముగ్గురు, నలుగురు రైతులుకు కలిపి 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ల ద్వారా రైతులు తమ బోర్లకు 3.5 హెచ్‌పీ మోటర్లను ఏర్పాటు చేసుకొని నడిపిం చుకుంటున్నరు. ఒకవేళ 10 హెచ్‌పీ మోటర్లు వాడితో బోర్లు కూడా పని చేయవు. ట్రాన్స్‌ఫార్మర్లు కూడా మార్వాల్సి వస్తుంది. అర్థం.. పర్థం లేకుండా మాట్లాడే కాంగ్రెసోళ్లను పట్టించుకో కుంటేనే మంచిది. వాళ్లు అధికారంలోకి వచ్చేది లేదు.. నచ్చేది లేదు.

- గడిపెల్లి లింగన్న, మోటర్ వైండింగ్ మెకానిక్, చెన్నూర్

..ఎందుకివ్వాలి ఒక్క చాన్స్

గిప్పటికే పదకొండు సార్లిచ్చి నిండా మునిగినం..

- పం ఒరుగబెట్టేసిన్రు.. మమ్మల్ని అప్పుల పాలు జేసిన్రు..
- ఎవుసం వదిలేసి కుటుంబం అంతా కూలీలుగా మారినం..
- గిప్పుడేమో మళ్ల మూడు గంటల కరెంటని వస్తున్నరు..
- 10 హెచ్‌పీ మోటర్లు పెడితే లచ్చ కర్సయితది.. మీరిస్తరా..
- కాంగ్రెస్ నాయకులను ప్రశ్నిస్తున్న రైతన్నలు..

మంచిర్యాల, నవంబర్ 22(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : రైతు లపై లక్షల రూపాయల ఆర్థిక భారం మోపి, అప్పుల ఊబిలోకి నె ట్టాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నదని రైతులు మండిపడుతున్నరు. మూడు గంటల కరెంట్ సరిపోతదని మేం చెప్పినమా.. 10 హె చ్‌పీ మోటార్లు కావాలని అడిగినమా.. అని నిలదీస్తున్నరు. మా కు తెలిసినంత వరకు వ్యవసాయానికి 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లు సరిపోతాయంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు పె ట్టి దానికి కావాల్సిన పైపులు, వైర్లు, స్టార్టర్లు అన్ని కొ త్తవి కొనాల్సిందేనని, వీటన్నింటికీ లక్ష రూపాయల కంటే ఎక్కువ అవుతుందని చెప్తున్నరు. అంత మొత్తం కావాలంటే అప్పు తేక తప్పదని.. కోరికోర కొరవితో తల గోక్కోవాలా అని ప్రశ్నిస్తున్నరు. వ్యవసా యం ఎట్లా చేయా లే మాకు తెలుసునని.. ఆ కాంగ్రెసోళ్లు చెప్పే కల్లబొల్లి మాటలు వింటే కరెంట్ కష్టాలు తప్పవని హెచ్చరిస్తున్నరు. 24 గంటలకు బ దులు 3 గంటల కరెంట్ మాత్రమే ఇస్తమన్నందుకా.. అవసరం లేకున్నా 10 హెచ్‌పీ మోటర్లతో ముమ్మలను ముంచాలని కు ట్రలు చేస్తు న్నందుకా.. ఎందుకు కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలని ప్రశ్నిస్తు న్నరు. పెద్ద మోటరు పెడితే బావులు, బోర్లలో నీరు త్వరగా అడుగంటుతాయని, మూడు గంటలు మా త్రమే వచ్చి పోయే కరెంట్‌తో మోటర్లు కాలిపోతయంటున్నరు. అదే జరిగితే నీటి కోసం ఏడవక తప్పద ని, మోటర్ల రిపే ర్లకు, కూలీలకు ఫైన్ కట్టక తప్పదని ఆవేదన చెందుతున్నరు. కాంగ్రెస్ క రెంట్ కుట్రలపై రైతులతో మాట్లాడి 'నమస్తే తెలం గాణ' అందిస్తున్న ప్రత్యేక కథనం..

కరెంట్ కష్టాలు తెలిస్తే..

కాసిపేట, నవంబర్ 22 : కరెంట్ కష్టాలు తెలిస్తే గట్ల మాట్లడరు. మూడు గంటల కరెంటని, 10 హెచ్‌పీ మోటర్లని చెబుతున్నరు. గతంలో కరెంట్ సరిపోక మస్తు తిప్పులపడ్డం. తెలంగాణ వచ్చాక బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇవ్వడంతో సమస్య తీరిపోయింది. కాంగ్రెస్ వాళ్లు చెప్తున్న 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే కాలిపోతయి. తిప్పలు పడాల్సి వస్తది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇస్తున్న 24 గంటల కరెంట్‌తో వ్యవసాయం మంచిగా సాగవుతుంది. రైతులు ఎవరైనా కోరుకునేది పొలం మంచిగా పండాలనే. గతంలో పడ్డ కష్టాలు చాలు. మళ్ల కాంగ్రెస్‌ను నమ్మం.

- రెడ్డి సదానందం, రైతు, కాసిపేట

పాణం పోయినా కాంగ్రెస్‌ను నమ్మం

మందమర్రి రూరల్, నవంబర్ 22 : కాంగ్రెసోళ్ల కాలంలో ఎవుసం చేసేందుకు అష్టకష్టాలు పడ్డం. రేవం త్‌రెడ్డిని బేకార్ మాటలు. తెలిసే.. తెల్కల మాట్లాడితే నడువదు. కరెంట్ ఎప్పుడచ్చేదో.. ఎప్పుడు పోయేదో తెల్కల పోయేది. రాత్రీ పగలూ పొలాల కాడనే ఉండేళ్లోళ్లం. కరెంట్ షాక్ కొట్టి.. పాములు, తేళ్లు కుట్టి మస్తు మంది చనిపోయేటోళ్లు. కాంగ్రెసోళ్లు చేసిన ఘనకార్యం ఇంకా గుర్తుంది. మళ్లెట్లా గా పార్టీని నమ్ముతం. పాణం పోయినా సరే.. కాంగ్రెస్‌ను నమ్మం. మళ్లా బీఆర్ఎస్‌తోనే ఉంటం.

- సుల్లిల్ల శ్రీనివాస్, రైతు, పాన్నారం

యాబై ఏండ్లలో చేసిందేమీ లేదు..

హాజీపూర్, నవంబర్ 22 : కాంగ్రెసోళ్ళు దేశాన్ని యాబై ఏండ్లు పాలించిండ్రు.. అప్పుడు ఏం జేసిండ్రు. గంటల కరెంటు ఎప్పుడు ఇస్తరో తెల్వదు. కరెంటు కోసం రాత్రిళ్లు బాయిల కాడ కావలి ఉండాలి. ఇప్పుడు కూడా గెలిస్తే రైతులను ముంచడానికే 3 గంటల కరెంటు ఇస్తామంటుండ్రు. తెలంగాణ వచ్చి నంక రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తున్నది. కాంగ్రెసోళ్లకు అధికారం ఇస్తే రైతుల బతుకులు ఆగమైతయ్. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల కరెంటుతో రైతులకు వీలు ఉన్న సమయంలో బాయిల కాడ మోటరు పెట్టుకొని పొలాలకు నీరు పెట్టుకుంటున్నరు.

-ముదిమడుగుల రాజయ్య, బుద్ధిపల్లి, హాజీపూర్

తెల్లందాక పొలాల కాడ పండేటోళ్లం

జైపూర్, నవంబర్ 22 : కాంగ్రెస్ గవర్నమెంటులో కరెంటుకోసం తెల్లందాక పొలాలకాడ పండేటోళ్లం. ఇప్పుడు తెలం గాణ ప్రభుత్వంలో 24 గంటల కరెం టుతో ఆనందంగా ఉన్నం. నిరంతరంగా కరెంటు వస్తుండడంతో పుష్కలంగా పంటలు పండుతున్నయ్. కాంగ్రెస్ వస్తే మూడు గంటల కరెంటు, 10 హెచ్‌పీ మోటర్లు అంటున్నరు. కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లా మోసపోవుడే. పొలాల కాడ పండుడే అయితది. గందుకే కేసీఆర్ వెంటే మేమంతా ఉంటం.

- ఆసంపల్లి మల్లయ్య, రైతు, ఇందారం

3 గంటల కరెంటుతో మడి కూడా తడువదు..

లక్షెట్టిపేట, నవంబర్ 22: కాంగ్రెసోల్లు చెప్పినట్లు 3 గంటల కరెంటు ఇత్తి ఒక మడి అన్న తడుత్తదా..? రేవంత్‌రెడ్డికి సాగు గురించి ఏమైనా తెలుసా..తెలువదా.. లేక రైతులు తెలి విలేనోల్లు అనుకుంటుండా ? అర్థం అయిత లేదు. తెలంగాణ వచ్చినంక సీఎం కేసీఆర్ 24 గంటల పాటు ఉచిత విద్యుత్ ఇస్తున్నడు. అది మాసి కళ్లు ఓర్వలేక మతి భ్రమించి మాట్లాడుతుండు రేవంత్ రెడ్డి. ఒకటే రెండు ఎకరాల పొలం చేసుకునే రైతు 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకుంటదా..? అంత స్తోమత ఉంటుందా ? అది తెలుసుకుని మాట్లాడితే మంచిగుంటది రేవంతుకు. కేవలం మూడు గంటల కరెంటు సరిపోతది అని చెప్పుండు కాదు నీ హాయాలో ఆ మూడు గంటలు కూడా సరిగ్గా ఇస్తుండు చాతకాకపాయె. ఇచ్చినోన్ని చూస్తే కండ్లు ఓర్వకపాయె అందుకే కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే గోసపడుతం..

- ఎనగందుల ప్రభాకర్, జెండా వెంకటాపూర్ గ్రామం, లక్షెట్టిపేట మండలం

కాంగ్రెస్‌తో అయ్యేదే ముందదు

కాసిపేట, నవంబర్ 21 : పంటలకు మూడు గంటల కరెంట్ సరిపోతుందని కొంత మంది కాంగ్రెస్ నాయకులు అనడం సరికాదు. మూడు గంటల విద్యుత్‌తో పంటలు పండవ్. 24 గంటల కరెంట్‌తోనే రైతులకు రంది లేదు. ఇక 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకొమ్మని చెబుతున్నరు. అట్లా చేస్తే మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయ్. రైతులకు మేలు చేయాలి కానీ ఇలా నోటికొ చ్చినట్లు మాట్లాడడం సరికాదు. కాంగ్రెస్ మళ్లొస్తే మోసమే. ఆ పార్టీతో అయ్యేదేముం డదు. నమ్మితే మోసపోవడమే.

- చెందె పోశం, రైతు, కాసిపేట

ధరణి తీసేస్తే రైతులు మునుగుడే..

లక్షెట్టిపేట, నవంబర్ 22 : అప్పట్లో వీఆర్వోల రాజ్యం ఉన్నప్పుడు రికా ర్డుల్లో భూమదలాయింపులు చేసి ఏదో ఒకటి రాసి రైతులను ఇబ్బంది పెట్టే వారు. ఇండ్ల చుట్టూ ఆఫీసుల చుట్టు తిప్పుకుంటూ డబ్బులు అడుగుతూ ముప్పు తిప్పలు పెట్టిటోళ్లు. సీఎం కేసీఆర్ వచ్చినంక ధరణి పెట్టి రైతుల భూముల రికార్డులను సరి చేసిండ్రు. గతంలో భూములు కౌలుకు ఇద్దా మంటే భయంగా ఉండేది కానీ ఇప్పుడు ధరణి వచ్చినంక ఆ భయం అనేదే లేదు. గట్ల పంచాయతీలు, పోలీస్ స్టేషన్‌లో కేసులు పెట్టుకునేటోళ్లు. కోర్టుల చుట్టూ తిరిగేటోళ్లు కానీ ధరణి వచ్చినంక ఆ ఘర్షణలు లేకుండా రైతులు ప్రశాంతంగా ఉంటుండ్రు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ వస్తే ధరణి తీసేసుడో లేకుంటే ఏదో చేసుడో అంటుండు రేవంత్ రెడ్డి. అది మాత్రం రైతులను ముంచుడు కోసమే అని మాకు తెలుసు.

- రింక భీమన్న, కొత్తకొమ్ముగూడెం గ్రామం

కాంగ్రెస్ 'కాలం'.. పదేండ్లు వెనక్కే..

కౌలుదారు 'కాలమ్'తో రైతులకు అరిగోస తప్పదు..

- అధికారులు, కోర్టుల చుట్టూ తిరిగే దుస్థితి మళ్లీ రావొద్దు..
- రైతుల తలరాతలు మార్చే హక్కు ఇంకొకడికి ఎందుకియ్యాలే..
- పైరవీలు, కొట్లాటలు, గొడవలు మాకెందుకు?

మంచిర్యాల, నవంబర్ 22(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : పటేల్, పట్వారీ వ్యవస్థ, ఆ తర్వాత వచ్చిన రెవెన్యూ వ్యవస్థ.. ఏదైనా సరే రైతులను ఏడిపించినయ్. అధికారులు రాత్రికి రాత్రి పట్టాదారుల పేర్లు మార్చి రైతుల బతుకులను ఆగం చేసేటోళ్లు. రాత పద్ధతిలో ఉన్న రికా ర్డుల్లో, పహాణీల్లో ఇష్టం వచ్చినట్లు మార్పులు-చేర్పులు చేసేటోళ్లు. ఆయన పెన్ను పట్టి రాసిందే భూమి. గీసిందే హద్దు. రైతులకు తమ పేరు మీద ఉన్న భూమి వేరేటోళ్ల పేరిట మారిందన్న విషయం కూడా తెలియదు. అక్కరకో, ఆడబిడ్డ పెండ్లికో, కొడుకు చదువుకో భూమి అమ్ముకుందమని చూసే సరికి వాళ్ల పేరిట భూమి ఉండేది కాదు. అప్పుడు మొదలయ్యేది అసలు కథ.. ఎవ్వసం పక్కన పెట్టి రెవెన్యూ ఆఫీసుల చుట్టూ, వీఆర్‌వోల చుట్టూ తిరుగుడుకే సరిపోయేది. భూమి కోసం పైరవీలు కొట్లాటలు, గొడవలు, పోలీస్‌స్టేషన్‌లో పంచాయి తీలు.. ఇవేవి తెగకపోతే కోర్టు దాకా పోక తప్పేది కాదు. కోర్టుకు పోయిన ముచ్చట ఎంతకూ తెగక అరిగోస పడాల్సి వచ్చేది. గప్పట్ల ఈ పంచాయితీలన్నీ పహాణీలో ఉన్న 31 కాలమ్స్‌తో మొదలయ్యేది. ముందుగా పహాణీలో ఉన్న అనుభవదారుకాలంలో భూమి యాజమా నిగా ఉన్న రైతు కాకుండా మరొకరి(కబ్జా దారు) పేరు ఎక్కించేటోళ్లు. అది జరిగిన ఏడాదిలోపూ రైతు పహాణీ చెక్ చేసుకోలేదా.. వచ్చే ఏడా దికి అనుభవదారు పట్టాదారు అయ్యేటోడు. అసలు పట్టాదారు రోడ్డున పడేటోడు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ గీ పనే చేస్తనని చెప్పుకొని ఓట్లు అడుగుకున్నది. అనుభవదారు (కౌలు)దారు కాలమ్ తీసుకు వచ్చి రైతులను మళ్లీసారి మోసం చేయాలని చూస్తున్నది. భూమిని అమ్ముకోవాలన్నా, కొనాలన్నా,.. రైతు వచ్చి వేలిముద్ర పెడితే గానీ సాధ్యం గాని డిజిటల్ వ్యవస్థ ధరణిని రద్దు చేస్తామంటున్నది. ధరణిని తీసేసి మళ్లీ రాత పుస్తకాలు తెచ్చి, వీఆర్వోలను పెట్టి, కౌలుదారు కాలమ్ తీసుకొచ్చి.. లంచం ఇస్తే చాలు హక్కుదారుల పేర్లను మార్చే వ్యవస్థను తీసుకురావాలని కుట్రలు పన్నుతున్నది. పదేళ్ల కిందట తెలం గాణలో ఎలాంటి పరిస్థితి ఉండెనో.. అదే మళ్ల తీసుకురావాలని చూస్తున్న కాంగ్రెస్‌కు పొరపాటున అవకాశం ఇచ్చినా.. తమను నట్టేట ముంచడం ఖాయమని రైతులు భయపడిపోతున్నరు. మా తలరాతలు మార్చే హక్కు ఇంకొకడికి ఎందుకియ్యాలే.. పైరవీలు, కొట్లాటలు, గొడవలు మాకెందుకు.. ఇవన్నీ తీసుకొచ్చే కాంగ్రెస్ కాలం వొద్దే వద్దు అని తెగేసి చెప్పున్నరు. ధరణి తీసేస్తామంటున్న మోసకారి కాంగ్రెస్‌పై రైతుల అభిప్రాయాలు..

ధరణి ఎత్తేస్తే అరిగోసే..

కాసిపేట, నవంబర్ 22 : ధరణితోనే భూములకు రక్షణ కలి గింది. పూర్తిస్థాయి రికార్డులు ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. ఎవ రితో పని లేకుండా రైతులు నేరుగా పోయి పనులు చేసుకొని వచ్చే వీలుంది. ఇగ ధరణిని ఎత్తివేస్తే మళ్లా కాంగ్రెసోళ్లు అరిగోస పెట్టుకుంటరు. ఒక్కడి మాట.. మరొకడు వినడు.. అంతా ఆగం బతుకుతైతయి. కాంగ్రెస్‌బు దగ్గరికి కూడా రానియ్యం.

- సిదం గణపతి, రైతు, కాసిపేట

కాంగ్రెస్ అంటే నష్టం చేయడమే..

కాసిపేట, నవంబర్ 22 : ధరణితో రైతుల సమస్యలు పరి ష్కారమవుతున్నయి. రూపాయి లంచం ఇవ్వాల్సిన పని లేకుం టైంది. ధరణిని తీసే స్తామని కాంగ్రెస్ అనడం రైతులకు నష్టం చేయడమే. గతంలో ఆన్‌లైన్ విధానం లేక ఇష్టం వచ్చినట్లు భూములు తారుమారు చేశారు. పాత రెవెన్యూ విధానం తీసివేసి, ఆన్‌లైన్ చేయడం వల్ల ఆ సమస్య తీరింది.

- పెంద్రం మధు, రైతు, కాసిపేట

ధరణి తీసేస్తే దళారీ వ్యవస్థే

చెన్నూర్, నవంబర్ 22 : తెలంగాణ రాష్ట్రం వచ్చి నంక రైతుల భూములకు భద్రత కల్పించేందుకు సీఎం కేసీఆర్ ధరణి వ్యవస్థను తీసుకొచ్చారు. ఇది ఎంతో మేలు చేకూరేలా ఉంది. కాంగ్రెసోళ్లు ధరణిని తీసేస్తే పాత పద్ధతే వస్తుంది. రైతులంతా మళ్లా ఆగమే. ఇప్పుడు అమ్ముకున్న, కొనుక్కున్న మధ్యవర్తులతో సంబంధం లేకుండా మీ సేవ నుంచి స్లాట్ బుక్ చేసుకొని, తహసీ ల్దార్ కార్యాలయంకు పోతే ఒక్క నిముషంలో రిజిస్ట్రేషన్ అవుతుంది. సీఎం కేసీఆర్ సార్ ఇచ్చే రైతుబంధు డబ్బులు కూడా ధరణి వల్లే జమ అవుతున్నయి. రైతులు కాంగ్రెసోళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలే.

- కాళేశ్వరం బాపగౌడ్, రైతు, కొమ్మెర

కొట్లాటలు మొదలైతయ్..

కాసిపేట, నవంబర్ 22 : ధరణి అమలుతో భూ సమ స్యలు చాలా వరకు పరిష్కారమయ్యాయి. ఎలాంటి దళారీ వ్యవస్థ లేదు. ధరణిని తీసేస్తామని కాంగ్రెసోళ్లు చెప్పడం సరైనది కాదు. అలా అయితే మళ్లా భూముల కోసం కొట్లాటలు అయితయి. దళారీ వ్యవస్థ పెరుగు తుంది. చేయి తడుపనిదే పని కాదు. ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తుది. ఇప్పుడున్న ధరణే ఎంతో బాగుంది. కాంగ్రెస్‌ను నమ్మితే తల నొప్పే..

- ప్రేంకుమార్, యువ రైతు, కాసిపేట

భూములు గుంజుకునేందుకే ధరణి వద్దంటుండ్రు..

లక్షెట్టిపేట, నవంబర్ 22 : మన సీఎం కేసీఆర్ వచ్చి నంక తెచ్చిన ధరణి సిస్టంతో దొంగ రిజిస్ట్రేషన్లు అయిత లేవు. కాంగ్రెస్ పార్టీ, టీడీపీ పార్టీల రాజ్యం ఉన్నప్పుడు భూమి ఒకరిది అయితే రికార్డుల్లో పేరు ఒకరిది ఉండేది. అక్కడ కిరికిరి మొదలు అయిందంటే అది ఒడినేది కా దు. తహసీల్దాఫీస్ చుట్టు చెప్పులు అరిగేలా తిరుగుడు, లంచం ఇచ్చుడు ఉండేది. రైతుల పేర్లు మాయం అయి పెద్ద పెద్ద నాయకుల పేర్లు వాళ్ల ఇంట్లోళ్ల పేర్లు రికార్డుల్లో దర్శనం ఇచ్చేది. అది మార్చాలని మళ్లీ వాళ్లే దగ్గరకు పోవాలే. ఆఫీసోళ్లు వాళ్ల మాట తప్పా ఇంకోళ్లకు మాట ఇనోటోళ్లు కాదు. ధరణితో ఇప్పుడు అసోంటి బాధలు మొత్తం పోయినయ్. విరాసత్ చేయాలన్నా భూమిని పంచాలన్నా అందరూ కలిసి ఆఫీస్‌కు వచ్చి సారు ముందట ఒప్పుకుంటనే అయితది. రైతుల భూములు గుంజుకునేందుకే కాంగ్రెస్ నాయకులు ధరణి తీసేస్తా మని అంటుండ్రు.

-పూదరి జీవన్, రైతు బలరావుపేట